# ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా శ్రీనివాస్‌రావు

## నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు దారా రమేష్

**కొత్తగూడెం, జూలై06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కోశాధికారిగా అశ్వరావుపేట మండలానికి చెందిన సీమకుర్తి తాత శ్రీనివాస్ రావును నియమించారు. ఈ మేరకు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఆ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్యవైశ్య మహాసభను మరింత పటిష్ఠం చేయుటకు జిల్లా కమిటీల నియామకం చేపట్టామని, దీనిలో భాగంగానే జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కోశాధికారిగా తాత శ్రీనివాస్ రావును నియమించడం జరిగిందని, త్వరలోనే పూర్తి స్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి సీమకుర్తి తాత శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంతో





అప్పగించిన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా తనను నియమించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెల చంద్రశేఖర్, అశ్వరావుపేట మండల అధ్యక్షుడు సీమకుర్తి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు లోక్నాథ్ గుప్తా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ధారా నగేష్, డిఎస్ఎస్‌వీఎం కెబాబు(దారా శ్రీనివాస్), నరేంద్రుల అను బాబు తదితరులు పాల్గొన్నారు.


